1993
నుండి
వెలువడుతున్నది

ఎలమి : ఒల్లాపి
(నందన : జ్యేష్ఠం)

జూన్ 2012

## తెలుగుజాతి పత్రిక

# నడుస్తున్న చరిత్ర

● నుడి ● నాడు ● నెనరు

15 రూ.



# నుడి - పర్యావరణం

- తెలుగుజాతి వారసత్వ సంపద
- శ్రీలంకలో తెలుగు రాజ్యం
- తెలుగు నుడిపెంపు తీరు – చర్చ
- తెలుగు నుడిదండలు
- తెలుగు సాహిత్యంలో గద్దర్ ఒక దృశ్యకావ్యం

# డా॥ కె. శ్రీనివాస్‌కు తాపీ ధర్మారావు పురస్కారం




(ఎడమ నుండి) మండలి బుద్ధప్రసాద్, జయధీర్ తిరుమలరావు, పొత్తూరి వెంకటేశ్వరరావు, జస్టిస్ చలమేశ్వర్, కె. శ్రీనివాస్, చుక్కా రామయ్య, సామల రమేష్‌బాబు



జస్టిస్ చలమేశ్వర్ చేతుల మీదుగా పురస్కారాన్ని అందుకున్న సందర్భంగా డా॥ కె. శ్రీనివాస్ దంపతులు, పెద్దలు



ప్రసంగిస్తున్న ముఖ్య అతిథి జస్టిస్ జాస్తి చలమేశ్వర్



తన స్పందన తెలియజేస్తున్న డా॥ కె. శ్రీనివాస్





పొట్టిశ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలోని డా॥ నందమూరి తారకరామారావు కళామందిరంలో నిండుగా పాల్గొన్న సభికులు

## చదువరులతో ఒకమాట....



### ఎస్.పి.వై.రెడ్డి, బి.ఇ.,

**భారత పార్లమెంటు సభ్యులు**

**నంది సంస్థల అధినేత, నంద్యాల.**

**నడుస్తున్న చరిత్ర పోషకులు**

దాదాపు అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు, కేంద్ర ప్రభుత్వమూ అమలు చేస్తున్న ప్రజాకర్షక పథకాల్లో తక్కువ ధరకే ఆహార ధాన్యాలనందించే పథకం ముఖ్యమైనది. దీనివల్ల బొక్కసంపైన పెద్ద బరువు పడుతున్నా దీనిని అమలు చేసి తీరవలసిన పరిస్థితి. రెక్కాడితేగాని డొక్కాడని బీదా బిక్కీ జనాలకు ఇటువంటి పథకాలే అంత ముద్ద పెడుతున్నాయి. అయితే ఇటీవలికాలంలో - మన రాష్ట్రంలో ఆహారమంటే వరి బువ్వే అనే స్థితి వచ్చేసింది. నిజానికి వరి ఒక్కటే ప్రధాన ఆహారవనరు కారాదు. జొన్న, రాగి, సజ్జ, కొఱ్ఱ, వరిగ, ఆరిగ, సామ లాంటి చిరుధాన్యాలెన్నో ఉన్నాయి. నిన్నమొన్నటివరకు మన పెద్దలు ప్రతిరోజూ ఇష్టపడితిన్న ధాన్యాలే ఇవి. తెలంగాణ, రాయలసీమ లాంటి చోట్ల ఆర్థికంగా ఉన్నత కుటుంబాలలో కూడా ఇప్పటికీ జొన్న, రాగి ధాన్యాలు వాడుతున్నవే. జొన్న, రాగి, సజ్జ ధాన్యాలను పిండిచేసి, రొట్టెలుగానో, సంగటిగానో అంబలిగానో చేసుకొని తినాలి. కొఱ్ఱ, వరిగ, ఆరిగ ధాన్యాలనైతే వరిలాగా అన్నం వండుకొని తినవచ్చు. పైగా ఇవి వరికంటె చిన్నవిగా ఉండి, చూడడానికి నాజూకుగాను, తినడానికి తేలికగాను ఉంటాయి. మార్కెట్లో బియ్యం కిలో 30 రూపాయలకుపైగా అమ్ముతున్నాయి.పై చిరు ధాన్యాలేవయినా, కిలో 10, 15 రూపాయలకు మించవు. వీటిని కూడా సబ్సిడీ క్రింద (తక్కువధరకు) ఇచ్చి ప్రజలకు అలవాటు చేస్తే ప్రజలకు ఆరోగ్యమే కాకుండా రైతులను యీ పంటలను పండించే దిశగా ప్రోత్సహించినట్లు అవుతంది. పత్రికలు, ప్రసార మాధ్యమాలు ఈ ధాన్యాలతో చేసే వంటలకు ప్రచారం కల్పిస్తే ఇవి చాలా వేగంగా ప్రజల్లోకి వెళ్లగలవు.

**ఈ పత్రికలో రచయితలు వ్యక్తం చేసే అభిప్రాయాలు వారి స్వంతం. వారితో పత్రిక యాజమాన్యం, సంపాదకుడు ఏకీభవించవలసిన అవసరం లేదు.**

ప్రపంచ పర్యావరణ దినోత్సవం జరుపుకోవడం మనమంతా మరింత స్థిరమైన ప్రపంచాన్ని సాధించడం కోసం కృషి చేయవలసిన అవసరాన్ని మనకు గుర్తు చేస్తోంది. ఈ సంవత్సరం మనం చేపట్టిన 'హరిత ఆర్థికం - అది మిమ్మల్ని కూడా భాగస్తులని చేస్తుందా?' అనే అంశాన్ని అవలోకిస్తే మనలో ప్రతి ఒక్కరు ఈ భూగోళంపై పర్యావరణాన్ని కాపాడవలసిన అవసరాన్ని ఎత్తి చూపుతోంది. పుటలు 9,10




## లోపలి పుటలలో....


| | | |
|---|---|---|
| **నుడి కడలి :** ఏరుకొంటే ఎన్నలేని అన్ని తెలుగుమాటలు | **స. వెం. రమేశ్** | 6 |
| **సంపాదక హృదయం :** వారసత్వ కమిషన్‌ను వెంటనే ఏర్పరచాలి | | 7 |
| **ప్రత్యేకవ్యాసం :** నుడి - చుట్టుముట్టుక(పర్యావరణం) | **స.వెం. రమేశ్** | 9 |
| **తెలుగుజాతి వారసత్వ దినోత్సవంగా...** | **కాలువ మల్లయ్య** | 12 |
| **పిలుపు :** రామప్ప కట్టడాల రక్షణకై కదలిరండి | **రామప్ప పరిరక్షణ కమిటి** | 15 |
| **నుడిపెంపు తీరుపై చర్చ జరగాలి** | **స. వెం. రమేశ్** | 17 |
| **మన్నన :** ప్రవసాంధ్ర వీరగాథ | **మాడభూషి సంపత్కుమార్** | 21 |
| **ప్రత్యేక వ్యాసం :** తెలుగు సాహిత్యంలో గద్దర్... | **కత్తి పద్మారావు** | 23 |
| **శ్రీలంకలో తెలుగు రాజ్యం** | **డి. పి. అనూరాధ** | 26 |
| **తెలుగు నుడిదండలు** | **కీ.శే. మారేపల్లి రామచంద్రశాస్త్రి** | 29 |
| **నల్లమల చెంచు బతుకు కతలు-15 :** పులిచింతలు... | **దాసరి చినమూగన్న** | 33 |
| **స్పందనలు** | | 35 |
| **కన్యాశుల్కము - భాష** | **కీ.శే నిడుదవోలు వెంకటరావు** | 38 |
| **తెలుగునాడు చరిత్రకారులు :** ప్రొ॥ ప్రతిభా చిన్నప్ప | **జి. వెంకటేశ్వరరావు** | 41 |
| **వక్కాణం :** ప్రజలను వేధిస్తున్న రాజకీయ వైఫల్యం | **చలసాని నరేంద్ర** | 42 |
| **ఆదర్శం :** తెలుగు విద్యార్థుల సేవలో సేవాభారత్ ట్రస్ట్ | **ఎస్. రంగస్వామినాయుడు** | 45 |
| **దేవిశెట్టిపల్లిలో ఒక రోజు** | **పూదోట శౌరీలు** | 46 |
| **పుస్తక సమీక్షలు** | | 47 |
| **నోలిలు(గ్రంథాలయం)** | | 50 |



కవితలు : **డా॥ సి. నారాయణరెడ్డి, గురజాడ వెంకట రామదాసు, అడిగోపుల వెంకటరత్నం**

ఫొటోలు : **తమ్మా శ్రీనివాసరెడ్డి, సంకేపల్లి నాగేంద్రశర్మ, అడపాల సుబ్బారెడ్డి**

పకపకలు: సరసి, శేఖర్ బొమ్మలు : పుట్టా పెంచల్దాస్

ముఖచిత్రం : **కిరణ్‌కుమారి** కైసేత : **లావేటి త్రివేణి, షాకీరా**

సంపాదకుడు : **డా॥ సామల రమేష్‌బాబు**

**నడుస్తున్న చరిత్ర**, జి-2, శ్రీవాయుపుత్ర రెసిడెన్సీ, హిందీ కళాశాల వీధి, మాచవరం, విజయవాడ-**520004**. *e-mails:* ncharithra@rediffmail.com ncharithra@gmail.com

దూరవాణి: (కార్యాలయం) *0866 - 2439466* సంపాదకుడు : *98480 16136*


రచయితలకు విజ్ఞప్తి : మీ రచనలతోపాటు, హామీ పత్రాన్ని తప్పక జతపరచాలి. ఆ రచన ఏ ఇతర పత్రిక పరిశీలనలోనూ లేదనీ కేవలం నడుస్తున్నచరిత్రలో ప్రచురణకు మాత్రమే పంపుతున్నామని హామీ పత్రంలో వ్రాయాలి. మీ పేరు, పూర్తి చిరునామా, ఫోను నెంబరు తెలియపరచాలి.

సంపాదకీయం

# వారసత్వ కమిషన్‌ను వెంటనే ఏర్పరచాలి

తెలుగు భాష ప్రాచీనతపై ఇటీవల చర్చ జరుగుతున్న సంగతి తెలిసిందే. అంతకంటే ముందు తెలుగుజాతి చరిత్రను తెలుసుకోవాలి. అందుకోసం పురావస్తు ఆధారాలు సేకరించాలి. వీటితోపాటు సంప్రదాయ కథనాల్ని మథనం చేసి నిజానికి దగ్గరగా ఉన్న విషయాల్ని పురావస్తు ఆధారాలతో పోల్చి చూచుకోవాలి. అప్పుడు జాతిచరిత్ర, భాష, లిపి మొదలైన అంశాలను ఖచ్చితంగా తెలుసుకోగలుగుతాం.

ఇక తెలుగువారి చరిత్ర గురించి పురావస్తు ఆధారాలకోసం చరిత్ర పూర్వయుగమైన శిలాయుగపు పనిముట్లు, రంగులతో ఆదిమానవుడు వేసిన బొమ్మల (శిలాయుగపు చిత్రకళ)ను గురించి అవగాహన ఉండాలి. వరంగల్ జిల్లా పాండవుల గుట్ట, మెదక్ జిల్లా ఆస్తలాపూర్, మహబూబ్‌నగర్ జిల్లా సంగనోన్‌పల్లి, కర్నూలుజిల్లా కేతవరం, కడపజిల్లా పాలకొండలు ఇలా దాదాపు అన్ని జిల్లాల్లో శిలాయుగపు చిత్రకళ ఉన్నా ఒక్క కాకతీయ హెరిటేజ్ ప్రాజెక్టు కింద పాండవుల గుట్టమాత్రమే ప్రపంచ పురావస్తు శాస్త్రవేత్తల దృష్టినాకర్షించింది. అది కూడా మాజీ ఐఏఎస్ అధికారి పాపారావు, ఇందిరా గాంధీ నేషనల్ సెంటర్ ఫర్ ఆర్ట్స్ వారి చొరవవల్లే. క్రీ. పూ. 12000-8000 వేల సం॥ల కాలానికి చెందిన ఈ చిత్రకళను రాష్ట్రప్రభుత్వం విస్మరించటానికి కారణం వారసత్వ సంపద పట్ల ఏమాత్రం శ్రద్ధలేకపోవటమే.

అలాగే అభివృద్ధి చక్రాల కింద అనేక వారసత్వ స్థలాలు, కట్టడాలు నిర్దాక్షిణ్యంగా తొలగించబడుతున్నాయి. 1960వ సం॥ పురాతన స్థలాలు, చారిత్రక కట్టడాలు, ప్రాచీన కళాఖండాలు చట్టం అమలు అంతంత మాత్రంగానే ఉంది. దీనికి ప్రభుత్వాన్ని, పురావస్తు శాఖను నిందించి ప్రయోజనం లేదు. చరిత్రను చదివే విద్యార్థులు, చెప్పే అధ్యాపకులు, ఫోరంఫర్ బెటర్ హైదరాబాదు, ఇండియన్ నేషనల్ ట్రస్ట్ ఫర్ కల్చరల్ హెరిటేజ్ లాంటి సంస్థలతో చేతులు కలిపి ఉమ్మడి కార్యాచరణ పథకాల్ని రచించి, వారసత్వ స్థలాలు, కట్టడాలున్న ప్రాంతాల ప్రజల్ని భాగస్వాములను చేయాలి. ఇందుకోసం రాష్ట్ర పురావస్తు శాఖ, కేంద్ర పురావస్తు శాఖలున్నా, వాటి పరిరక్షణలో కొన్ని ఇబ్బందులు కూడా ఉన్నాయి.

రోడ్లు వేసేప్పుడు, వెడల్పు చేసేప్పుడు, బహుళార్థ సాధక ప్రాజెక్టులు కట్టేప్పుడు గతంలో కొన్ని వారసత్వ కట్టడాలను పరిరక్షించగా, నిధులు లేవనే నెపంతో మరికొన్నింటిని అలానే నీటి కింద వదిలేశారు. అభివృద్ధిపనుల నెపంతో వారసత్వ కట్టడాలకు వాటిల్లిన ముప్పును తెలిపే మూడు నాలుగు మచ్చులున్నాయి. కరీంనగర్ జిల్లా కోటలింగాల వద్ద జరిపిన త్రవ్వకాల వల్ల శాతవాహనులకు ముందు రాజులు క్రీ.పూ. 4వ శతాబ్దికే తెలంగాణాను పాలించారనీ శాతవాహనులు కూడా ఛిముకుని ఆధ్వర్యంలో ఇక్కడ నుండే పాలన మొదలుపెట్టి ముందు ఎగువకు ఆ తర్వాత మొత్తం దక్షిణాపథాన్నంతా పాలించిన సంగతీ తెలియవచ్చింది.

ఇచ్చంపల్లి ప్రాజెక్టు కింద ముంపుకు గురవుతున్న కోటలింగాలలో రాష్ట్ర పురావస్తు శాఖ విస్తృతంగా జరపాల్సిన తవ్వకాల్ని మొక్కుబడిగా ఇంకుడు గుంతల్ని తలపించేట్లు ఒకటీరెండుచోట్ల అరకొరగా తవ్వారు. మొత్తం కోటలింగాల నగరాన్ని తవ్వితే ధాన్యకటకాన్ని మించిన ఆనవాళ్లు బయల్పడి, చరిత్రకారులకు సవాళ్లు విసరగలదని పురాతత్వవేత్తలు అభిప్రాయపడుతున్నారు. మొన్నీమధ్య మొక్కట్రావుపల్లిలో శాతవాహన రాజు హకుసిరి కూతురు ఒక మంత్రి కుమారుడు కలిపి, కోటలింగాలలోని ఒక బౌద్ధస్థూపానికి ఒక ఆయకపటాన్ని, రాతిగొడుగును దానంచేసిన క్రీ.శ. 2వ శతాబ్దంనాటి బ్రాహ్మీశాసనం బయటపడగా ఎక్కడో మైసూరులో ఉన్న కేంద్రశాసన విభాగం వారొచ్చి పరిశీలించినా, ఇప్పటివరకూ రాష్ట్రపురావస్తుశాఖ కదలకపోవడం విచారకరం!

మరోవైపు కొందరు స్థానిక పరిశోధకులు, క్రియాశీలురు వ్యక్తిగతంగా చేయాల్సినదంతా చేస్తూనే ఉన్నారు. కోటలింగాలకు ఎగువనున్న స్తంభంపల్లి దగ్గరగల పాషిగాం గ్రామంలో ఉన్న పాలరాతి బౌద్ధస్థూపాన్ని రోడ్డు కాంట్రాక్టర్ బుల్డోజర్‌తో తవ్వి పక్కనపడేస్తే, పురావస్తు శాఖ ఆముక్కల్ని సేకరించి, కరీంనగర్ మ్యూజియంలో యథాతథంగా పునర్నిర్మించింది.

ఎప్పుడో 1990 ప్రాంతంలో కరీంనగర్ జిల్లాలో గొడిశాల, వరంగల్ జిల్లాలోని జాకారం, రామానుజపురంలలో

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=880**

* * *

**Read old issues of Nadustunna Charitra @**

**http://kinige.com/kbrowse.php?via=author&id=60**